రైతులపై పోలీసుల పాశవిక లాఠీఛార్జ్‌ను ఖండించండి

అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకల మాధవరావు

విశాలాంధ్ర-పలాస : రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరలు కల్పించాలని, ఏం.ఎస్.పి చట్టం చేయాలని, మోడీ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని కోరుతూ పంజాబ్ హర్యానా ఉత్తర ప్రదేశ్ రైతాంగం చేపట్టిన నిరసన ప్రదర్శనపై పోలీసులు అమానుషంగా జరిపిన లాఠీచార్జి ను తీవ్రంగా ఖండించాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకల మాధవరావు అన్నారు.గురువారం పలాస లో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ డ్రోన్లతో భాష్ప వాయువులను ప్రయోగించిందని, చెవులు చిల్లులు పడే విధంగా సోనిక్ ఆయుధాల ప్రయోగం చేసి, రైతులను అడ్డుకొనేందుకు ముళ్ల కంచెలను, భారీ సిమెంటు దిమ్మెలను ప్రయోగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లపై భారీ గోతులను తవ్వి ట్రాక్టర్లు రాకుండా భారీ ఇనుప సీలలను నాటిందన్నారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా రైతులు చేదించుకొని ఢిల్లీ సరిహద్దులకు చేరుకున్నారన్నారు. పోలీసులు చేసిన పాశవిక లాఠీ చార్జి లో అనేక మంది రైతులని గాయపరిచారని ఈ అమానుష లాఠీ చార్జి ని, మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఆయన తీవ్రంగా ఖండించారు గత మూడు నెలలుగా రైతులు కనీస మద్దతు ధరల చట్టం చేయకపోతే ఢిల్లీలో నిరసనను తెలియజేస్తామని చెబుతూ వచ్చారని అయినా రైతుల విజ్ఞాపనను మోడీ ప్రభుత్వం పెడచెవిన పెట్టి వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల పరంచేయాలని దుర్బుద్ధితో రైతులపై దుర్మార్గమైన దాడికి పోనుకుందని అన్నారు. ఒకవైపు చర్చలని పిలుస్తూనే రెండో వైపు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కనీస మద్దతు ధరల కమిటీలో రైతు ప్రతినిధులను నియమించకుండా ప్రభుత్వ అనుకూల వ్యక్తులు నియమించుకొని రైతాంగానికి తీరని అన్యాయం చేసిందని అన్నారు. రైతులపై నిర్బంధాన్ని ఆపి తక్షణమే రైతాంగంతో చర్చలు జరిపి కనీస మద్దతు ధరలు చట్టం చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని రైతులు పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.అలాగే గత ఉద్యమంలో మరణించిన రైతంగానికి నష్టపరిహారం ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తుందన్నారు.

రోడ్లు అభివృద్ధి, సంక్షేమానికి సీఎం జగన్ ప్రాధాన్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: రాష్ట్ర రోడ్లు అభివృద్ధి, రాష్ట్ర ప్రజలు సంక్షేమ, ప్రజా శ్రేయస్సు, విద్యా వైద్య ము, రైతులు శ్రేయస్సు,, మహిళ లు శ్రేయస్సు, పథకాలు ఇలా అన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. గురువారం పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాతపట్నం మండలంలోని సోద గ్రామంలో రూ.200.00 లక్షల రూపాయలతో స్టేట్ డెవలప్మెంట్ స్కీం నిధులతో చేపట్టిన కిమిడి-రుగడ 1/8 నుండీ 13/120 వరకు రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి ఇంకా కొన సాగాలన్న మళ్ళీ మళ్ళీ వై ఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించు కుందామని పిలుపు నిచ్చారు, పాతపట్నం నియోజకవర్గప్రజలు రెండు సార్లు వైస్సార్సీపీ నే గెలిపించారని ఇప్పుడు ముచ్చట గా మూడో సారి భారీ మెజారిటీ తో నన్ను గెలిపిస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు,,, లెక్క లేనన్ని సంక్షేమ పథకాలు ఇవన్నీ కొనసాగాలంటే మళ్ళీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలోసోద సర్పంచ్ ఏ పార్వతి,, గోళ్ళ సుధాకర్ రావు,జె సిఎస్ మండలకన్వీనర్ ఏ

సూర్యమ్, వైస్ ఎంపీపీ ఎస్ ప్రదీప్, సర్పంచ్ ప్రతినిధులు తూలుగు ప్రవీణ్ గేదెలసూర్యం, సర్పంచ్ ఎస్ ఆనంద్ రావు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు మహిళ లు అధికసంఖ్యలో పాల్గొన్నారు, ఆర్ అండ్ బి శాఖ, డి ఈ సాగర్, జె ఈ ఈ బి, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది చేపట్టిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంపై గుంటూరు నుంచి వర్చువల్ విధానంలో ప్రసారమైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులు, వాలంటీర్లతో కలిసి వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పథకాలను ఇంటింటికి అందజేయడంలో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది వాలంటీర్లకు అభినందన కార్యక్రమం నిర్వహిస్తున్న దని చెప్పారు. వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మరింత మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

జిల్లాలో సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలు పొందిన గ్రామ వార్డు వాలంటీర్లు 12123 మంది వున్నారన్నారు. వీరికి సర్టిఫికేట్, శాలువా, బ్యాడ్జ్, మెడల్ తో నగదు పురస్కారాలు అందజేస్తామన్నారు. ప్రభుత్వం వాలంటీర్లకు గతం కంటే ప్రోత్సాహకాలను పెంచిందని సేవా వజ్ర నగదు పురస్కారం పొందిన 40 మందికి రూ.45 వేల చొప్పున బహుమతి, సేవా రత్న నగదు పురస్కారం పొందిన 171 మందికి రూ.30 వేలు చొప్పున, సేవా మిత్ర పురస్కారం పొందిన వారు 11192 మందికి రూ.15 వేల చొప్పున బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. వాలంటీర్లకు వందనం పేరుతో జిల్లాకు కేటాయించిన అవార్డుల మొత్తం రూ.18,56 కొట్లని ప్రకటించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన పలువురు వాలంటీర్లు బంగారు ఉమా శంకర్ (దంది వేసి), హేమలత (అరసవల్లి), బంటుపల్లి లక్ష్మణ్ (కొర్ని), గురుగుబల్లి శివాజీ (ఆమదాలవలస), బర్రి లక్ష్మి (పొందూరు), బి.పాపారావు (జలుమూరు), కింజరాపు కిశోర్ (ఎచ్చెర్ల)లకు సేవా వజ్ర పురస్కారాలను కలెక్టర్ ప్రధానం చేశారు. ఈ అవార్డు వారిలో మరింత బాధ్యత పెంచుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏడు రోజుల పాటు వాలంటీర్లకు వందనం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతి రావు, గ్రామ/ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, జిల్లా పరిషత్ సీఈఓ డి.వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పొందర, కూరాకుల కార్పొరేషన్ ఛైర్పర్సన్ రాజాపు హైమావతి అప్పన్న, పలువురు అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపట్ల అలసత్వం వద్దు

కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర-నరసన్నపేట : ఎన్నికల విధులు పట్ల అలసత్వం వద్దు అని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ అన్నారు.గురువారం పర్యాటలో భాగంగా నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలో రికార్డులు వివిధ స్థాయి అధికారులు పనితీరులను పరిశీలించారు. మ్యూటేషన్ ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలన్నారు. ఓటర్ నమోదులో ఫారం 6 తీసుకునేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని తాసిల్దార్‌కు సూచించారు. నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఉండాలని ఆర్ఓలు, ఏఆర్ఓలు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం నరసన్నపేట సచివాలయాన్ని పరిశీలించి పౌరు సేవలపై ఆరా తీశారు.

కథా నిలయంలో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: కదా నిలయంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య వేదిక ప్రతినిధులు కథా నిలయం సందర్శించి కారా మాస్టారు తనయులు కారా సుబ్బారావును కలిసి కదా నిలయం విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య వేదిక ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణరావు మాట్లాడుతూ కదా నిలయం,, కారాపై తెలుగు సాహిత్య వేదిక ఒక సంకలనం తీసుకొచ్చిందని అన్నారు. ప్రపంచంలోనే కదా నిలయం ఏర్పాటు చారిత్రాత్రిక విషయమని అన్నారు.. ఈ సమావేశంలో కారా సుబ్బారావు మాట్లాడుతూ కథానియం వార్షికోత్సవాలు ఇకపై రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 24న హైదరాబాదులో కథా నిలయం వార్షికోత్సవం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారని, ప్రపంచంలో తెలుగు రాష్ట్రాలో కారా అభిమానులు, సాహితీవేత్తలు ఉన్న ప్రాంతాల్లో కారా, కథా నిలయంపై సాహితీ కార్యక్రమాలు, వార్షికోత్సవాలు నిర్వహిస్తామని ఆ విధంగా కథానియం ప్రాచుర్యాని తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష దినోత్సవం పోస్టర్లను తెలుగు సాహిత్య వేదిక ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇస్రో శాస్త్రవేత్త డబ్బీరు వెంకట శరత్ కవి, జె. వి. కుమార్, అరవల రవీంద్రబాబు, వినోద్, బి ఉమామహేశ్వరరావు , కథానిలయం ప్రధాన కార్యదర్శి ఎస్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండగ నిజరూప దర్శనం

- ఘనంగా ప్రారంభమైన రథసప్తమి వేడుకలు
- అన్నిదారులు అరసవల్లివైపే
- పటిష్ఠ ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఆరోగ్య ప్రదాత అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి నిజరూప దర్శనంతో భక్తులు పులకించిపోయారు. స్వామివారి నిజరూపం కమనీయమని, కనులపండువగా ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సూర్య జయంతిని పురస్కరించుకొని మాఘశుద్ధ సప్తమినాడు ఏటా ఈ రథసప్తమి వేడుకలను నిర్వహిస్తుంటారు. శుక్రవారం రథసప్తమి కావడంతో గురువారం అర్థరాత్రి తరువాత శారదపీఠం ఉత్తరాధికారి స్వామి మాత్మనాదేంద్రస్వామి తొలి పూజలు అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి సాంప్రదాయం ప్రకారం ప్రభుత్వం తరువాత పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం సామాన్య భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. గురువారం అర్ధరాత్రి ఒంటి గంట నుంచి ఉదయం 4గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనంతోపాటు క్షీరాభిషేక సేవలు నిర్వహించి అనంతరం శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల వరకు భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కలుగనుంది. స్వామివారిని దర్శించుకుంటే అన్ని రోగాలు తొలగిపోతాయనే నానుడితో రథసప్తమి నాడు స్వామివారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుంచే గాక రాష్ట్ర నలు మూలల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో అరసవల్లికి చేరుకుంటున్నారు. గురువారం

సాయంత్రం నుంచే భక్తులంతా క్యూలైన్‌లకు చేరుకున్నారు. స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

- పకడ్బంధీ ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం... రథసప్తమి వేడుకల నేపధ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ఠ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం నిర్వహించింది. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ తోపాటు జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక, మున్సిపల్ కమిషనర్ తోపాటు డీఆర్‌వో, ఆర్డీవోలతోపాటు ఆలయ డీసీ రమేష్‌బాబులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. అరసవల్లి వచ్చే వాహనాలకు 80అడుగుల రోడ్డులో పార్కింగ్ సౌకర్యం కల్పించారు. క్యూలైన్‌లలో ఎటువంటి అసౌకర్యం కలుగుకుండా తాగునీరు. వైద్య సదుపాయాలు కల్పించారు. భారీ ఎత్తున పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు.

'రాజధాని' సినిమా రిలీజ్ చేయాలి : గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : వేలాదిమంది రైతుల కన్నీరు.. కోట్ల మంది భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని రాజధాని ఫైల్స్ పేరుతో రిలీజ్ అయిన సినిమాను అర్ధాంతరంగా ఆపివేయడంతో అటు ప్రజలు, ఇటు ప్రజాప్రతినిధులు బగ్గుమంటున్నారు. ఇది ప్రభుత్వ నియంత్రణ పరిపాలనని, రాజధాని రైతులంటే రాజధాని వ్యవహారం అంటే అంత భయం ఎందుకని శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని కీర్తిక థియేటర్లో గురువారం రాజధాని ఫైల్స్ సినిమాని అర్ధాంతరంగా ఆపివేయడంతో ప్రభుత్వ ఉద్దేశం ఏమిటనీ, వైకాపా ప్రభుత్వానికి అనుకూలమైన సినిమాలు యాత్ర, యాత్ర-2 లాంటివి థియేటర్లో ప్రదర్శించవచ్చుగాని కోట్లమంది ప్రజలు భవిష్యత్తుని చూపే రాజధాని సినిమా ప్రజలు చూడ కూడదా అనీ శంకర్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విషయాల్లో కూడా ఇటువంటి దుర్మార్గపు ఆలోచన పడుతుందని, ఎప్పటికి ప్రజలు చీకొడు తున్న తీరు మారడంలేదని, వెంటనే సినిమా ప్రదర్శన కు అనుమతి ఇవ్వాలని లేకపోతే తీవ్ర వ్యతిరేకత చూస్తారని ఇటువంటి పనికిమాలిన ఆలోచనలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, జిల్లా తెలుగదేశం పార్టీ కోశాధికారి మరియు కస్టర్ ఇంచార్జీ ఇప్పిలీ తిరుమల, నియోజకవర్గం ప్రెసిడెంట్‌రెడ్డి శంకర్, ఇంటి శంకర్ మాజీ డైరెక్టర్ బొల్లా నాగేంద్ర యాదవ్, తూలుగు మాజీ సర్పంచ్ కోయ్యాన జగదీష్, మండల పార్టీ అధ్యక్షులు గొండు వెంకట రమణమూర్తి, తెలుగు యువత కార్యదర్శి గొండు శ్యామ్ సుందర్, టీడీపి మహిళ నాయకురాలు పేట పద్మ, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ నిజం ఉందిన్, చీపురు రమణ, గురుగుబిల్లి కమలనాథం, పొన్నాడ కిషోర్, రంది రాజు,పొన్నాడ ప్రసాద్, మణి అభిమానులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మెట్టూరు బిట్-3లో రూరల్ హాట్ నిర్మాణం

చిన్నయ్య ఆదివాసీ వికాస్ పరిషత్ కృషి

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం మెట్టూరు బిట్3 ఏరియాలో రూరల్ హాట్ నిర్మాణంకు 15 లక్షల రూపాయిలు నిధులు మంజూరైనట్లు చిన్నయ్య ఆదివాసీ వికాస్ సంఘం అధ్యక్షురాలు పడాల లీషా తెలిపారు. బుదవారం ఈ రూరల్ హాట్ నిర్మాణంకు భూమిపూజ ఆమె నిర్వహించారు. రూరల్ హాట్ ప్రయోజనాలను ఆమె వివరించారు. ఈ నిర్మాణం పూర్తయితే ఇక్కడ సంత ఏర్పాటు జరుగుతుంది అన్నారు. గిరిజన రైతుల పండించే పంటలను ఇక్కడ అమ్ముకోవచ్చన్నారు. మైదాన ప్రాంత రైతులు కూడా దీన్ని ఉపయోగించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోయాలాపు శ్రీనివాస రావు మాన్య దీపిక డైరెక్టర్ కైలాష్ సహు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-జలుమూరు : మండలం పర్లాం పంచాయతీ గ్రామంలో రూ. 40 లక్షల నిధులతోలి నిర్మాణం చేపట్టిన నూతన సచివాలయ భవనం, రూ. 21.80 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన రైతు భరోసా కేంద్రం, రూ.20.80 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్, అల్లాడ పంచాయతీ గ్రామంలో రూ. 40 లక్షల నిధులతోలి నిర్మాణం చేపట్టిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, మండల ప్రత్యేక ఆహ్వానితులు పైడి విఠల్, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, దాము మన్మధరావు, మూకళ్ల సత్యం తోపాటు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.15.30 లక్షలకు ఆశీల పాట ఖరారు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ వేలం పాట మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కమిషనర్ టి.నాగేంద్రబాబు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించగా 15 లక్షల 30వేల రూపాయలకు అత్యధికంగా పాట పాడి ఎరుగ మోహనరావు పాటను దక్కించుకున్నారు. మార్కెల్ ఆశీలు పాటలో ఎరుగు మోహనరావు, పట్ట బైరాగిలు పోటా పోటీగా పాట పాడగా పట్ట బైరాగి 15.29 లక్షల రూపాయలు వరకు పాట పాడి విరమించడంతో 15.30 లక్షల రూపాయలకు ఎరుగ మోహనరావు పాట పాడి మార్కెట్ వేలం పాటను దక్కించుకున్నారు. అదే విధంగా జంతు వధశాల కోసం మీరాఖాధిర్ హుస్సేన్, అబ్బుల్ రాజేష్ ఖాన్ పోటా పోటీగా పాట దక్కించుకునేందుకు ప్రయత్నం చేయగా 43,500 రూపాయల వరకు పాట పాడి మిరా ఖాధిర్ హుస్సేన్ నిలిచిపోవడంతో అబ్బుల్ రాజేష్‌ఖాన్ 45వేల రూపాయలకు జంతు వధశాల వేలం పాటను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బల్ల గిరిబాబు, కమిషనర్ నాగేంద్రబాబులు మాట్లాడుతూ మున్సిపాలిటీ గజిట్ ప్రకారమే ఆశీలను వసూలు చేయాలని, ధరల టిక్కట్టుపై తప్పనిసరిగా మున్సిపల్ ముద్ర ఉండాలని, ఎక్కడైనా అక్రమంగా వసూళ్లకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వేలం పాటలో ఆర్.ఐలు అప్పలస్వామి, అమర్‌లు పాల్గొన్నారు.

రావలసిన బకాయిలు సకాలంలో ఇప్పించండి

నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ సిబ్బంది నిరసన

విశాలాంధ్ర-మెళియాపుట్టి : తమకు రావలసిన పాత బకాయిలను సకాలంలో ఇప్పించాలని, ఎర్నల్ లీవ్స్ తదితర వాటికి సంబంధించిన నగదును విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర సంఘా పిలుపుమేరకు రెవెన్యూ ఉద్యోగులు తహసిల్దార్ కార్యా లయం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ యొక్క నిరసనను తెలియజేశారు. దీనికి సంబంధించి వారు తెలియజేసిన వివరాల్లోకి వెళితే డిఎ ఏరియర్స్, పి.అర్.సి బకాయిలు, ఐఆర్, తదితర పాత బకాయిలు చెల్లించాలని, ఎర్నల్ లీవ్స్‌కి సంబంధించి తమకు రావాల్సిన నగదును వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర సంఘాల పిలుపుమేరకు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి తమ యొక్క నిరసనను తెలియజేస్తూనే రెవెన్యూ కార్యాలయ ఆవరణలో, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర సంఘాల పిలుపుమేరకు గురువారం నాడు నిరసన ప్రదర్శన చేపట్టారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న విధానాలలో డిప్యూటీ తహసిల్దార్లను డిప్యూటేషన్ విధానం పై ఒక ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి పంపించే ప్రక్రియ చేపడుతున్నరని దీనివల్ల ప్రజలకు సేవలు అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని అందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని నిలుపుదల చేయాలని వారు ఓ ప్రకటనలో కోరుతున్నారు. ఈ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ శంకర్రావు, సీనియర్ సహాయకుల కృష్ణారావు, మండల సర్వేయర్

నాసా పోటీలకు రవీంద్రభారతి విద్యార్థులు

విశాలాంధ్ర-సోంపేట : ప్రతి సంవత్సరం వలే ఈ విద్యా సంవత్సరంకు కూడా లాస్ ఏంజెల్స్, కాలిఫోర్నియాలో మే23 నుంచి 26 తేదీల్లో జరిగే అంతర్జాతీయ సమ్మేళనంకు రవీంద్రభారతి విద్యార్థులు నూతన ఉత్సాహంతో, ఉత్తేజంతో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వివిధ అంశాలలో మావు, ద్విత్య ఆయుర్, కృతిమ పృద్వి, లీడ, ఆకాష్, జుమ్ వెల్ట్రామ్, సుపేసు, యోకెన్, ఆర్-ఎర్త్, కృతిమ్ టెర్ర, ఫోనిక్స్, ఈక్వినాక్స్, ఇన్నూటియా, సొసైటీ ఆఫ్ స్పేస్ వాకర్స్, నోవా టెర్రజోజో మొదలైన 14 ప్రాజెక్టులతో సందస్థిమైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. రవీంద్రభారతి విద్యాసంస్థల చైర్మన్ ఎంఎస్ మణి విద్యార్థులను ప్రోత్సహిస్తూ విజేతలై జగజ్జేగతలై పోటీలో నిలవాలని ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తూ వారికి శుభ వచనాలను, సూచనలను తెలిపారు. ఇలాంటి మరెన్నో విజయాలను సాధించి రవీంద్రభారతి విద్యాసంస్థల కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేసేలా విద్యార్థులు అందరూ తయారు కావాలని నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ ఎన్.వెంకటేష్, ఉపాధ్యాయులు ఆకాంక్షిస్తూ వారికి ఆశీర్వచనాలు తెలిపారు.

ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలి : హెచ్‌ఎం ఖగేశ్వరరావు

విశాలాంధ్ర-కవిటి: కష్టంగా కాకుండా ఇష్టంతో ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని హెచ్ ఎం ఖగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని బి.జి పుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఫంక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బంది 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా హెచ్‌ఎం ఖగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉన్న స్థానాలకు చేరాలంటే 10వ తరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చి ఉన్న స్థానం చేరాలని తెలిపారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయ సిబ్బంది కార్యదర్శి బాబురావు, ఉపాధ్యాయులు భవాని, పొందల ప్రసాద్, గొనప జోత్స్న, వైకుంఠ రావు, జానకి, ఖుర గౌడ్, బల్లెడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ఇరువురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయినట్లు 108 సిబ్బంది తెలి పారు. గురువారం సాయంత్రం ఆముదాల వలస పట్టణంలో అండర్ టర్నల్ వద్ద ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొన్నాయి. దీంతో ఇరువురుకు తీవ్ర గాయాలు కాగా మన్నయ్యపేటకు చెందిన దుర్గారావుకు తల పైన బలమైన గాయం తగిలింది. అలాగే ఎడమ కాలు కూడా విరిగింది. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం ఒరిస్సా కు చెందిన దీపక్ నాయక్, మున్సిపాలిటీ లోని మన్నయ్యపేట కు చెందిన దుర్గారావుగా గుర్తించారు. వీరిని శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి 108 సహాయంతో చికిత్స నిమిత్తం తరలించారు.

నాదెండ్ల మనోహర్‌ను కలిసిన సిరిపురం

పాతపట్నం టికెట్ ఇస్తే జనసేనలోకి ఒకే

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం నుండి తనకు జనసేన టికెట్ కేటాయిస్తే పోటీలో ఉంటానని పాతపట్నం నియోజికవర్గ నాయకులు విద్యావేత్త సిరిపురం తేజేశ్వరారవు జనసేనలో కీలకనేత నాదెండ్ల మనోహర్‌వద్ద అన్నట్లు తెలిసింది. పాతపట్నం సీటును పొత్తులో బాగంగా తమకు కేటయించాలని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును మొన్నటి సీట్లు సర్దుబాటు చర్చల్లో కోరినట్లు తెలిసింది.

దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

విశాలాంధ్ర-మందస: మందసలో వివేకానంద విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో గురుదేవ్ చారిటబుల్ ట్రస్టు విజయనగరం సహకారంతో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సొండిపూడి ఆధ్వర్యంలో గురువారం పలువురు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ఉపకరణాలు అందజేశారు. ఐదుగురు దివ్యాంగులకు చంక కర్రలు, నలుగురికి ఇయర్ రింగ్స్ మిషన్లు, నలుగురికి వీల్‌చైర్లు, 10 మందికి ఆర్టీసి బస్సు పాస్‌లను అందజేశారు. అంద దివ్యాంగులకు బ్లైండ్ స్టిక్స్, ఒక్కరికి కృత్రిమ కాలును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థ అధ్యక్షులు ఎం.భాస్కరరావు మీడియాతో మాట్లాడుతూ త్వరలో ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో ఉన్న దివ్యాంగులను గుర్తించి వారికి అవసరమైన ఉపకరణాలు అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సి.హెచ్.యల్లమ్మ లక్ష్మణమూర్తి, సంఘ సేవకులు గిన్ని తిరుపతిరెడ్డి, వివేకానంద విద్యానికేత్ సిబ్బంది పాల్గొన్నారు.

పాత్రికేయులపై భౌతికదాడులు సరికాదు

మాలమహానాడు ఖండన

విశాలాంధ్ర-రణస్థలం : మండల కేంద్రంలోని ఓప్రయివేటు హెూటల్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాలమహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కెసీ చెన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న పాత్రికేయులపై భౌతిక దాడులకు పాల్పడం మాలమహనాడు తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పక్షాలపై, ప్రజా సంఘాలపై ప్రభుత్వ ఉద్యోగులపై ఆఖరికి అంగన్వాడీ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. దళితులకు సంబంధించిన 29 రకాల పథకాలను రద్దు చేసి కక్ష సాధింపులకు వైకాపా ప్రభుత్వం పాల్పడిందని అన్నారు. ఈ కార్యక్రమం లో దళిత నాయకులు సీత అప్పుడు, నరసయ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

తిలక్ పుట్టినరోజు వేడుకలకు భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: శ్రీకాకుళం వైఎస్సార్‌సీపీ పార్లమెంటు ఇన్‌చార్జీ పేరాడ తిలక్ పుట్టినరోజు సందర్భంగా నందిగాం వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలనుంచి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలు హాజరు అవుతారని వైకాపా నాయకుడు చెబుతున్నారు. తిలక్‌పుట్టిన రోజు సందర్భంగా భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు అన్ని గ్రామాలనుంచి హాజరు అయ్యేవిధంగా ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు అన్నెపు రామారావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ హేమసుందరరాజు భారీ ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మండల పరిషత్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని అక్కడ నుంచి అందరం కలిసి నందిగాం బయలదేరి తిలక్ శుభాకాంక్షలు తెలిజేద్దామని వారు పిలుపునిచ్చారు.

తిలారు రైల్వేస్టేషన్ వద్ద ఇంట్లో చోరీ

విశాలాంధ్ర-జలుమూరు: మండలం తిలారు రైల్వేస్టేషన్ వద్ద వైశ్య రాజు సంతోష్ రాజు ఇంట్లో చోరీ జరిగిందని ఎస్ఐ మధుసూదనరావు బుధవారం తెలిపారు. రాత్రి 11 గంటల వరకు టీవీ చూసిన కుటుంబ సభ్యులు మేడపైకి వెళ్లి నిద్రించారు. బుధవారం తెల్లవారు జామున చూసేసరికి ఇంటి బీరువా తాళాలు పగలగొట్టి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐదున్నర తులాల బంగారు ఆభరణాలు, పావు కిలో వెండి దొంగిలించినట్లు బాధితులు తెలిపారు.

'రాజధాని' సినిమాను నిలిపివేసిన అధికారులు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ భాస్కర్‌రామ సినిమా థియేటర్లల్లో గురువారం "రాజధాని ఫైల్స్" సినిమాను రెవిన్యూ, పోలీసు అధికారులు వెళ్లి సినిమా ప్రదర్శనను నిలిపి వేశారు. హైకోర్టులో ఈ సినిమాపై స్టే ఉన్నందు కారణంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సినిమా ప్రదర్శనను నిలిపి వేసినట్లు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ తెలిపారు. సుమారు గంట పాటు సినిమా ప్రదర్శించడంతో ఒక్కసారిగా సినిమా నిలిపి వేయడం పట్ల ప్రేక్షకులు ఎందుకు సినిమా నిలిపి వేసేరో తెలియక ప్రేక్షకులు అయోమయంలో పడ్డారు. చివరకు సినిమా థియేటర్ యజమానుల నుంచి ప్రేక్షకులకు టిక్కట్ల సొమ్మును తిరిగి ఇచ్చివేశారు.

సభకు స్వచ్ఛందంగా తరలివచ్చారు

- నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్షకు సిద్ధం
- టిడిపి ప్రతినిధులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభకు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారని తెలు గుదేశం పార్టీ నాయకులు తమ్మినేని విద్యాసా గర్ స్పష్టం చేశారు. గురువారం పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గం అభివృద్ధిపై తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులు, ఈ ఐదేళ్లలో వైసీపీ చేసిన అభివృద్ధిపై సమీక్షించేందుకు మేము సిద్ధమని మండలాల వారీగా లేదా నియోజక వర్గం పైన చర్చించేందుకు స్థలం నిర్ణయించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సవాల్ విసిరారు. ఆనాడు పంచాయతీ రాజ్ మంత్రిగా లోకేష్ 205 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో 44 రోడ్ల ను అభివృద్ధి చేసిన ఘనత టిడిపి దే అన్నారు. వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత ఆర్ అండ్ బి కు బదలా యించి నిర్వహణ చేయవచ్చని వైసీపీ ఆ నిధులను ఏమి చేసిందో ప్రజలకు తెలపాలన్నారు. లోకేష్ శంకరావంపై విమర్శలు చేయడంపై తిప్పి కొట్టారు. కేవలం టిడిపి సాధికారత సభ్యులు ఆరువేల మూడువందల మంది ఉన్నామని వారికి సరిపడే కళ్యాణ మండపాలూ లేవు గనుక బహిరంగంగా మా కార్యకర్తలు చర్చించు కుంటున్నామని అయినప్పటికీ పదిహేను వేలమంది టీడీపీ కుటుంబ సభ్యులు హాజరై జయప్రదం చేశారని అది మింగుడు పడని మీరు విమర్శలు చేయడం తగదన్నారు. అ సమావేశానికి హాజరైన జనం ఎంతమందో మీ ఇంటిలిజెన్స్ వారిని అడిగితే తెలుస్తుంది అన్నారు.ఆ నివేదిక బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పెనుబర్తి, దళ్ళ వలసలో రోడ్డు వేయలేదని విమర్శించే మీరు తొగరాం సర్పంచ్ గా నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఉండి దిబ్బలపేట ఇసుకలపేట నారిపేట హామ్లెట్ గ్రామలకు ఎందుకు రోడ్లు వేయలేదని నిల దీశారు. పట్టణంలో గేదలవానిపేటకు పైపు లైన్ వేస్తే నేటికీ అందించలేదని 64 కోట్ల రూపాయలు తాగునీటికి రవికుమార్ ఆధ్వ ర్యంలో పట్టణానికి అందిస్తే ఆపనులు ప్రారంభోత్సవంతోనే నిలిపి వేసిన చరిత్ర వైసీపీదన్నారు. సంఘం నిధులు సుమారు 8 కోట్ల రూపాయలు వెనుకకు మల్లాయి అంటే మీపనితనం ఎంత ఉందో అర్థం అవుతుంది అన్నారు. మీరాభివృద్ధి కోసం మాట్లాడేది అని దుయ్యబట్టారు. చంద్రబాబునాయుడుని విమర్శించే

స్థాయి నీకు లేదని రాజకీయ నాయకుడిగా తీర్చిదిద్దింది ఎవరో ఆత్మ విమర్శ చేసుకోవాలని మొదలపలస,బోర గోవిందరావు, సూకరాజు స్పష్టం చేశారు. దొంగ ఎఫ్ఐఆర్‌లతో చంద్రబాబును అరెస్టు చేస్తే ప్రపంచ దేశాల్లో ఉన్న ఎంతోమంది వైసీపీ ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసిన వారిలో ఉన్నారని గుర్తు చేశారు. మండ లానికి ఒకరు చొప్పున నాలుగు మండలాలు మున్సిపాలిటీకి ఐదుగురు చొప్పున మీరు చెప్పే చోటుకు వచ్చి అభివృద్ధి ఎవరు చేశారు చర్చించు కునేందుకు మేము సిద్ధమని బహి రంగ సవాల్ విసిరారు. అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం రవికుమార్ అని ఈ సందర్భంగా తెలిపారు. వైసిపి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

వైసీపీ నాయకులు నిద్రమత్తులో మాట్లాడుతున్నారు

మాజీ రాష్ట్ర జనవనరుల శాఖ అధ్యక్షుడు అప్పారావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం చిన్నసాన పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సంబాళ రాజశేఖర్ గతంలో ఏ పార్టీకి చెందిన నాయకుడో ఎంపీపీ, వైకాపా నాయకులు తెలుసుకొని మాట్లాడాలని, నిద్రమద్దులో మాట్లాడితే ప్రజల వద్ద నవ్వులపాలవుతారని మాజీ రాష్ట్ర జనవనరుల శాఖ అధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నాయకుడు కర్రి అప్పారావు అన్నారు. ఆయన గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ టిడిపి నాయకులే వైసీపీకి వెళ్ళి మళ్లి ఇప్పుడు టీడీపీకి వెలుతున్నారని చెబుతున్నారని వైసీపీలో ఉన్న చాలామంది నాయకులు గతంలో టిడిపి ఉన్నావారేనని, అయితే చిన్నసాన ఎంపీటీసీ సంబాళ రాజశేఖర్ ఇప్పుడు వైసీపీ, గతంలో కాంగ్రెస్ పార్టీకు చెందిన వ్యక్తియని ఇది వైకాపా నాయకులు తెలుసుకోవాలని ఆయన సూచించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలిశాసస సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి నియోజకపర్గంకు చేసిన అభివృద్ధి మరేనాయకులు చేయలేదని గుర్తించి, వైకాపాలోనే ఉంటే ప్రజలు మనకు అదరించరని, టిడిపిలోకి వెళితే తప్ప ప్రజలకు న్యాయం చేయలేనని భావించి టిడిపిలో చేరారని ఆయన పేర్కొన్నారు. వైకాపా పాలన నచ్చక చాలామంది ఈ పార్టీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి రావటానికి ఎదురుచూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో అచ్చెన్నాయుడు 50వేలు మెజారిటీతో గెలుపు కాయమని ఇది వైకాపా నాయకులు గుర్తించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు తరువాత వైకాపా రాష్ట్రంలో ఖాళీ అయిపోవడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. వైకాపా నాయకులు నిద్రమత్తులో మాట్లాడకుండా మెలికవతో మాట్లాడాలని ఆయన సూచించారు.

పేద అమ్మాయి వివాహానికి సారె అందజేసిన సత్యసాయి మహిళలు

విశాలాంధ్ర-సోంపేట : ప్రమాదవశాత్తు చాలా సంవత్సరాల క్రితం ప్రమాదంలో కుటుంబ సభ్యులను కోల్పోయిన మజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన సునీత అనే పేద అమ్మాయి వివాహం ఈనెల 18న గ్రామ ప్రజల సహకారంతో జరగనుంది. ఈ విషయం తెలుసుకున్న సోంపేట శ్రీసత్యసాయి దివ్య మందిరం మహిళలు గురువారం ఉదయం ఆ గ్రామానికి చేరుకుని ఆ అమ్మాయిని ఆశీర్వదించి, ఆ అమ్మాయితో దేవాలయంలో కుంకుమపూజలు జరిపించి అన్ని రకాల సామాగ్రి (సారె) అందజేశారు.

అన్ని దానాల్లోను అన్నదానం గొప్పది

302వ రోజు అన్నా క్యాంటీన్ కొనసాగింపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అన్ని దానాల్లోనూ అన్నదానం గొప్పదని, అన్నార్తుల కోసమే అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ గురువారం 302 వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్ లో 302 వ, రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పల్చోట పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్‌ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 550 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ అంబటి లక్ష్మీరాజ్యం, మండల మాజీ అధ్యక్షులు గొండు వెంకటరమణమూర్తి, రఫీ, నీజామ్, రమణ,మోహన్, ఆనంద్,ముత్యలమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహా మృత్యుంజయ స్వామి వారి ఆలయానికి మైక్ సెట్ వితరణ

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని ముత్యాలపేట లో శ్రీ మహా మృత్యుంజయ స్వామి వారి ఆలయానికి కవిటి గ్రామానికి చెందిన పాండవ రామారావు,పాండవ చంద్రశేఖర్ మైక్ సెట్ ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే సౌండ్ సిస్టంను ఆలయానికి వితరణగా అందజేశారు. పాండవ రామారావు, పాండవ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకి శ్రీ అమృతవల్లి సమేత మహా మృత్యుంజయ స్వామి వారి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని స్థానిక ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పాటిన చంద్రశేఖరం, పాండవ నితిన్, ఆరంగి వెంకటరావు, పులకల శ్రీరాములు, వెంకటరావు, మొగిలిపూరి సీతాలు, కవిటి గ్రామానికి చెందిన యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో విజయాలు సాధించాలి

- వైకల్యాలను అధిగమించాలి
- హెచ్‌ఎం భరద్వాజ్ తో ప్రత్యేక అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: మనిషి జీవితంలో ముఖ్యమైనవి ఒకటి పుట్టినరోజైతే, రెండోది మనల్ని మనం తెలుసుకున్న రోజు అనీ, శ్రీకాకుళం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం దూసి సూర్యవిజయ భరద్వాజ అన్నారు. మనల్ని మనం మార్చుకోవడంద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించగలమనీ విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలిలో ప్రత్యేక కార్యక్రమంలో భరద్వాజ మాట్లాడారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం అనే అంశాలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో భరద్వాజ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తాను ఏడవ ఏటనే కంటిచూపును కోల్పోయాననీ, తల్లిని ఒంటరి చేసి కన్నతండ్రి వెళ్ళిపోయినప్పటికీ తాను కృంగి పోకుండా విజయం సాధించగలిగాననీ విద్యార్థులకు స్ఫూర్తి కలిగించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను అవకాశాలుగా మలచుకోవాలని సూచించారు. తాను అంధుడనైనప్పటికీ, ఎంతోమంది విద్యార్థులకు విద్యద్వారా వెలుగులు నింపుతున్నాననీ అన్నారు. సక్సెస్ ఫుల్ జీవితమే పక్కవాడికి వెలుగవుతుందనీ, విద్యార్థులు బర్నింగ్ డిజైర్‌తో పాజిటివ్ మైండ్ కలిగి ఏకాగ్రతతో మనసుపెట్టి చదవాలనీ పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు విజయావకాశాలను అందిపుచ్చుకోవాలనీ అన్నారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి రమేష్ సాహు మాట్లాడుతూ భరద్వాజ మాస్టారు సేవాకార్యక్రమాల్లో కూడా ముందుంటారనీ అన్నారు. లాస ఫౌండేషన్ ద్వారా కోట్ల రూపాయల విలువైన కార్యక్రమాలను అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.నాగేంద్ర, డి.రామకృష్ణ, లైబ్రేరియన్ ఆకెళ్ళ రామారావు, శ్రీనివాసరావు వినోద్ రాజు, విజయ, సంగీత, విజయ్, గౌతమి, తారాచంద్, సీనియర్ అసిస్టెంట్ కే.కమలాకర్ ఎన్.ఎస్.ఎస్.వలంటీర్లు పాల్గొన్నారు.

కళ్యాణి పాఠశాలలో ముందస్తు రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వద్ద రథసప్తమి సందర్భంగా ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మంత్ర ఏకతంగా సూర్య నమస్కారాలు అభ్యసన కార్యక్రమం విద్యార్థులచే నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు రథసప్తమి, సూర్య నమస్కారాలు విశిష్టత ప్రిన్సిపల్ పండి బిందుమాధవి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చిన్ననాటి నుంచే సూర్య నమస్కారాలు అభ్యాసన వల్ల శారీరిక, మానసిక శక్తి కలిగి ఆరోగ్యంతో పాటు తెలివితేటలు పెరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాలో 171 మంది ఎంపిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో ఏపీ ఎస్ ఎస్ డి సి ఆధ్వర్యంలో గురువారం మెగా ఉద్యోగ మేళాలో 59 మంది హాజరు కాగా 171 మంది ఎంపికయ్యారు ఈ నెలలో 14 ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు. జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కే సుధా మాట్లాడుతూ ప్రభుత్వం పోర్టల్ వివరాలు నమోదు చేసుకుంటే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తాయని చెప్పారు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి బి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఇంటర్వ్యూలో ఎంపిక కాని అభ్యర్థులు స్కిల్ హబ్ ట్రైనింగ్ కేంద్రాల్లో చేరి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు జిల్లాలో 8 నియోజకవర్గాల్లో ఈ కేంద్రాలు పని చేస్తున్నాయని చెప్పారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు జిల్లా టూరిజం అధికారి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలి

విశాలాంధ్ర-ఎచ్చర్ల : వేరొకరి ప్రాణాన్ని నిలిపేందుకు అవసరమైన రక్తదానాన్ని చేసేందుకు రావాలని స్కై కాలేజ్ అఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ బుడుమూరు శ్రీరామ్ మూర్తి అన్నారు. మండలం ఎస్ ఎస్ ఆర్ పురంలోని వ్యవసాయ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా రెడ్క్రాస్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రక్త నిల్వలు కొరత ఉండే అవకాశం ఉన్న దృష్ట్యా రక్తదానంలో యువత భాగస్వామ్యం కావాలన్నారు డీన్ డాక్టర్ కే మోష మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సామాజిక స్ఫూర్తి అవసరమని చెప్పారు ఈ శిబిరంలో 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారు కార్యక్రమంలో జిల్లా రెడ్క్రాస్ అధ్యక్షుడు ఈ జగన్మోహన్రావు కళాశాల యాజమాన్య సభ్యుడు కే దుర్గా శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త జి హర్షవర్ధన్ లైన్స్ క్లబ్ అరసవల్లి అధ్యక్షులు హారిక ప్రసాద్ జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.